RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, మే 13, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 31 | పేజీలు: 8 | వెల : రూ.1



కోర్టుకు హాజరు కావాలంటూ

## కవితకు నోటీసులు



# ధాన్యం సేకరణలో వేగం పెంచాలి

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి

రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తొద్దన్న సీఎం రేవంత్‌రెడ్డి

గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరతపై కఠిన ఆదేశాలు

జాప్యం చేసిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసుల హెచ్చరిక

గోదాముల సమస్యకు తాత్కాలిక ఏర్పాట్ల సూచన

అకాల వర్షాల దృష్ట్యా ప్రత్యేక కార్యాచరణకు ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు స్వయంగా పరిస్థితులను పరిశీలిస్తేనే సమస్యలు తగ్గుతాయని, ఎక్కడైనా నిర్లక్ష్యం చోటుచేసుకుంటే సంబంధిత కలెక్టర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ పురోగతి, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితిపై క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా కొనుగోళ్ల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రవాణా మరియు నిల్వ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, హమాలీలు, వాహనాల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు

(మిగతా 2వ పేజీలో)

# నీట్ యూజీ రద్దు

దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులకు షాక్

పేపర్ లీకేజీ ఆరోపణలతో పరీక్ష రద్దు చేసిన ఎన్టీఏ

రాజస్థాన్‌లో వెలుగుచూసిన వాట్సాప్ ప్రశ్నాపత్రం కలకలం

విచారణను సీబీఐకి అప్పగించిన కేంద్రం

డెహ్రాడూన్ నుంచి ప్రారంభమైన లీక్ వ్యవహారం

విద్యార్థులతో ఆటలాడారని కేంద్రంపై రాహుల్ విమర్శలు




న్యూఢిల్లీ: జాతీయ వైద్య విద్య అర్హత ప్రవేశ పరీక్ష (నీట్–యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకైనట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. పరీక్ష నిర్వహణలో విశ్వసనీయత దెబ్బతిన్న నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్ (యూజీ) పరీక్షను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సోమవారం ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. ఇప్పటికే పరీక్ష రాసిన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కొత్త తేదీలు ఖరారైన తర్వాత తాజా అడ్మిట్ కార్డులు జారీ చేస్తామని పేర్కొంది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంత పెద్ద స్థాయిలో నిర్వహించే జాతీయ పరీక్షపై లీకేజీ ఆరోపణలు రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. రాజస్థాన్‌లో ప్రశ్నాపత్రం వాట్సాప్ ద్వారా విస్తృతంగా ఫార్వార్డ్ అయినట్లు గుర్తించడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఒకచోట మాత్రమే లీక్ జరిగినా, అది అనేకమందికి చేరినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాజస్థాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) దర్యాప్తు జరుపుతుండగా, లీకేజీ వ్యవహారం విస్తృత స్థాయిలో ఉండే అవకాశం కనిపించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థను రంగంలోకి

(మిగతా 2వ పేజీలో)

# నేపాలి కల్పన మామూలు లేడీ కాదు..



హైదరాబాద్, మే 12, (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ప్రశాసన్ నగర్ అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. ఇంతటి భద్రత ఉండే ప్రాంతంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ (60) ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఆమెను దారుణంగా అంతం చేశారు. ఈ ఘటనలో నిందితుల కోసం పోలీసులు విపరీతంగా శ్రమిస్తున్నారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాన్ని పోలీసులు ఇప్పటికే ఒక అంచనాకొచ్చారు. ఆమె అత్యంత కఠినమైన పరిస్థితుల్లో ప్రాణం కోల్పోయారని పోలీసులు పేర్కొన్నారు. పోస్ట్ మార్టం నివేదికలో కూడా ఇదే తేలింది.ప్రశాసన్ నగర్ లో భద్రత చాలా కట్టు దిట్టంగా ఉంటుంది. పోలీసులు కూడా నిత్యం గస్తీ కాస్తూనే ఉంటారు. అయినప్పటికీ ఈ ఘటన ఎందుకు జరిగిందనేది అర్థం కావడం లేదు. ఈ ఘటన జరిగిన తర్వాత పోలీసులు దాదాపు 200కు పైగా సిసి టీవీల కేమెరాల ఫుటేజీ పరిశీలించారు. అంతేకాదు కొంతమంది పోలీసులు శుక్రవారం సాయంత్రం నేపాల్ వెళ్లినట్టు తెలుస్తోంది.ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్పన, మరో ఇద్దరు జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆటోలో ఎక్కారని.. వారు నాంపల్లి ప్రాంతంలో దిగినట్టు ఆధారాలు లభించాయి.. వారు నాగ్ పూర్ ప్రాంతానికి వెళ్లి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లడానికి వారు తెలంగాణ ఎక్స్ ప్రెస్ ఎక్కినట్టు తెలుస్తోంది. వి నేపథ్యంలో పోలీసులు ముందుగానే అక్కడికి వెళ్లారు. రైలు భోగిలలో విస్తృతంగా తనిఖీలు చేశారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. పోలీసులను తప్పు దోవ పట్టించేందుకు ఈ ఘటనకు పాల్పడిన వారు మధ్యలోనే దిగి ఉంటారని

(మిగతా 2వ పేజీలో)

# మోడీ గ్రేటర్ వ్యూహం



హైదరాబాద్, మే 12, (వాయిస్ టుడే) : తెలంగాణలో పర్యటించారు ప్రధాని నరేంద్ర మోడీ. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ జరిగింది. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డితో సైతం సన్నిహితంగా మెలిగారు ప్రధాని. ఒక విధంగా చెప్పాలంటే పక్క పొలిటికల్ వ్యూహంతోనే సాగింది నరేంద్ర మోడీ పర్యటన. అయితే మరోవైపు హైదరాబాదులో ఉంటున్న ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో గడిపారు మోడీ. అయితే దీని వెనుక గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికల వ్యూహం ఉన్నట్టు అర్థం అవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలను గమనిస్తే ఒక వ్యూహం ప్రకారమే సాగుతుంటాయి. ఇప్పుడు చంద్రబాబుతో పాటు పవన్ విషయంలో కూడా ప్రధాని ఆలోచన అదేనని ఒక టాక్ నడుస్తోందిమరి కొద్ది రోజుల్లో గ్రేటర్ ఎన్నికలు జరగనున్నాయి. భారతీయ జనతా పార్టీ వీటిని ఒక సెమీఫైనల్స్ గా భావిస్తున్నాయి. అందుకే

(మిగతా 2వ పేజీలో)

# డిజిటల్ సభ్యత్వ నమోదుపై బీఆర్ఎస్ కీలక నిర్ణయాలు

కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శుల సమావేశం



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన మంగళవారం పార్టీ ప్రధాన కార్యదర్శుల సమావేశం సుదీర్ఘంగా జరిగింది. దాదాపు ఆరు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన ఓటర్ లిస్ట్ సవరణ, ూ×= ప్రక్రియలు డిజిటల్ పద్ధతిలో కొనసాగుతున్న నేపథ్యంలో, పార్టీ సభ్యత్వ నమోదును కూడా డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో డిజిటల్ సభ్యత్వ నమోదు వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గానికి రాష్ట్ర కమిటీ నుండి సభ్యత్వ సమన్వయకర్తను నియమించాలని, అలాగే ప్రతి మండలం మరియు మున్సిపల్ బాడీ స్థాయిలో సభ్యత్వ సమన్వయ కమిటీలను రెండు మూడు రోజుల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం

(మిగతా 2వ పేజీలో)

# 47 డిగ్రీలకు చేరిన టెంపరేచర్



అదిలాబాద్, మే 12, (వాయిస్‌టుడే) : తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. మే 14వ తేదీ నుంచి మే 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల కాస్త ఉపశమనం లభించినప్పటికీ.. ఇకపై భానుడి భగభగలు రెట్టింపు కానున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరనుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్

వాయిస్ ఆఫ్ ప్రజలు

బుధవారం, మే 13, 2026

# కరీంనగర్ కాషాయ మయం

**హిందూ ఏక్తా యాత్రను ప్రారంభించిన బండి సంజయ్ కుమార్**

**నిజంగా తప్పు చేస్తే నా కొడుకును కూడా క్షమించను**

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



కరీంనగర్, మే 12(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన వివాదాస్పద కేసు నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్రలో పాల్గొన్న ఆయన.. తనపై,తన కుటుంబంపై రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.నా మీద, నా కుటుంబంపై కుట్రలు చేసిన వారిని వదిలిపెట్టను" అంటూ ఫైర్ అయిన బండి సంజయ్. ప్రజాజీవితంలో బిజీగా ఉండటం వల్ల తన కుమారుడికి సరైన సమయం ఇవ్వలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా జీవితంలో బిజీ అయ్యి నా కొడుక్కి టైమ్ ఇవ్వలేకపోయా అతడితో మాట్లాడలేకపోయా.అదే నేను చేసిన తప్పు.నిజాయితీగా బయటకు వస్తానని నా కుమారుడు మాటిచ్చాడు. కానీ నిజంగా తప్పు చేసి ఉంటే నా కొడుకును కూడా క్షమించను" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆయన మాట్లాడుతూ టవర్ సర్కిల్ పై కాషాయ జెండాను ఎగరేశాం. హిందువుల ఐక్యతను చాటేందుకే 16 ఏళ్లుగా హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నా,జై శ్రీరాం అనే నినాదమే హిందూ ధర్మాన్ని కాపాడుతుంది. హిందూ సమాజానికి ఆపదొస్తే జై శ్రీరాం నినాదంతో తెగించి కొట్లాడతాం,కరీంనగర్ లో గల్లీగల్లీలో ప్రజా సమస్యలపై కొట్లాడిన,చిన్న కార్యకర్తగా మొదలైంది నా ప్రస్థానం,బాధలను చూసి భయపడి పారిపోయేటోడ్ని కాను,హార్ట్ లో స్టంట్ ఉన్నా హార్ట్ ఫుల్ గా 1600 కి.మీలు నడిచిన,తెలంగాణ ప్రజల కష్టాలను పంచుకున్న,నాటి పాలకులు నాపై రాళ్ల దాడి చేసినా,109 కేసులు పెట్టి జైలుకు పంపినా భయపడలే,ఏ హిందువుకు ఆపదొచ్చినా అండగా ఉన్నా,నా కొడుకుకు టైమియ్యలేకపోయిన నా కొడుకును క్రిమినల్ గా చూపే ప్రయత్నం చేస్తున్నారు.నేను ఏ తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు.అయినా నా కొడుకును నేను సమర్ధించడం లేదు. చట్టాన్ని,న్యాయాన్ని గౌరవిస్తా,కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తాం.చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు.నా భార్య సైతం నన్ను ఫాలో అవుతోంది. నేనున్నా లేకున్నా కార్యకర్తలకు చేతనైనంత సాయం చేస్తోంది.ఈరోజు నా కుటుంబానికి నిప్పంటించారు.ఆ నిప్పుతో అవినీతి వ్యవస్థను దగ్ధం చేస్తా,నన్ను,నా కుటుంబాన్ని,నా కార్యకర్తలను ఇబ్బంది పెట్టినోడిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు.బండి సంజయ్ భయపడే ప్రసక్తే లేదు కాషాయ జెండా పట్టి కష్టాలు పడుతూనే ఉన్నా.అయినా బాధపడను.ధర్మం కోసం పోరాడుతూనే ఉన్నా.నా కొడుకుకు టైమివ్వకుండా నేను తప్పు చేసిన,తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు. నిరూపించుకోవాలని చెప్పిన,నా చివరి శ్వాస వరకు హిందూ ధర్మం కోసమే పనిచేస్తా అన్నారు.మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన ఆరోపణలతో నమోదైన కేసు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపుతున్న వేళ బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి.ఒకవైపు పోలీసుల విచారణ కొనసాగుతుండగా,మరోవైపు ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య విమర్శలు,ప్రతివిమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం బండి సంజయ్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# ధాన్యం సేకరణలో వేగం పెంచాలి

తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం రవాణా కోసం ఒప్పందం ప్రకారం సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని, అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికీ వెనకాడొద్దని హెచ్చరించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న హమాలీలను గుర్తించి వినియోగించుకోవాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రశీదులు అందించే విధంగా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అలా చేయడం ద్వారా తాలు, తరుగు పేరుతో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో లారీల కొరత ఉన్నట్లు సమాచారం వస్తోందని, అలాంటి చోట్ల ట్రాక్టర్లు, ఇతర స్థానిక వాహనాలను కూడా వినియోగించాలని సీఎం సూచించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా రవాణాశాఖ కమిషనర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు జిల్లాల్లో గోదాముల సమస్య ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం, తాత్కాలిక నిల్వ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించింది. అవసరాన్ని బట్టి రైతు బజార్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతర అందుబాటులో ఉన్న ప్రదేశాలను తాత్కాలికంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అక్కడ నిల్వ చేసిన ధాన్యాన్ని తర్వాత దశలవారీగా గోదాములకు తరలించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రాంతాల వారీగా సమస్య తీవ్రతను అంచనా వేసి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అధికారి జవాబుదారీతనంతో పనిచేయాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలకు వెనకాడదని హెచ్చరించారు. మొక్కజొన్న సాగు అధికంగా ఉన్న జిల్లాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లను సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే పోలీసు సహాయం తీసుకుని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం



జరగకుండా శాశ్వత కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు చేరవేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. వాతావరణ సమాచారాన్ని రైతులకు వేగంగా అందించే ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలని పేర్కొన్నారు. ప్రతి ఐకేపీ కేంద్రానికి ఒక అధికారిని, ప్రతి రైస్‌మిల్లుకు బాధ్యతాయుతమైన పర్యవేక్షణ అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి నిల్వ, రవాణా వరకు ప్రతి దశను అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ రద్దు



దింపినట్లు తెలుస్తోంది. విచారణకు పూర్తి సహకారం అందిస్తామని ఎన్టీఏ వెల్లడించింది. ప్రాథమిక దర్యాప్తులో బయటకు వచ్చిన వివరాల ప్రకారం డెహ్రాడూన్‌లో నివసిస్తున్న సికార్‌కు చెందిన రాకేశ్ మందవారియా వద్ద నుంచి ఈ ప్రశ్నాపత్రం బయటకు వచ్చినట్లు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి అది కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన విద్యార్థికి చేరినట్లు గుర్తించారు. ఆ విద్యార్థి మే 1న సికార్‌కు చెందిన తన స్నేహితులతో ప్రశ్నాపత్రాన్ని పంచుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం అది ఒక పేయింగ్ గెస్ట్ వసతి గృహ యజమాని చేతికి చేరి, అక్కడి నుంచి మరింత విస్తృతంగా విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లకు వాట్సాప్ ద్వారా పంపబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. లీకైనట్లు భావిస్తున్న ప్రశ్నాపత్రంలోని ప్రశ్నల్లో సుమారు 120 ప్రశ్నలు అసలు నీట్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలతో సరిపోలినట్లు రాజస్థాన్ ఎస్ఓజీ అదనపు డైరెక్టర్ జనరల్ విశాల్ బన్సల్ వెల్లడించారు. లీక్ అయిన పత్రంలో 400కుపైగా ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రశ్నాపత్రం పరీక్షకు కొన్ని వారాల ముందే విద్యార్థుల వద్దకు చేరిందని దర్యాప్తులో తేలినట్లు చెప్పారు. పరీక్షకు హాజరైన కొందరు విద్యార్థుల మొబైల్ ఫోన్లలో వాట్సాప్ చాట్‌ల రూపంలో ఈ ప్రశ్నాపత్రం గుర్తించినట్లు వెల్లడించారు. పేపర్ ప్రింట్లు తీసి మరింత మందికి పంపిణీ చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఒకసారి ప్రింట్ తీసిన తర్వాత ఆ కాపీలు ఎక్కడికి వెళ్లాయో గుర్తించడం కష్టమవుతుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఈ వ్యవహారంలో 20 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరిలో విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లు కూడా ఉన్నట్లు తెలిపారు. పరీక్ష రద్దు నిర్ణయంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మరోసారి పరీక్షకు సిద్ధం కావాల్సి రావడం మానసిక ఒత్తిడిని పెంచుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోచింగ్, వసతి, ప్రయాణ ఖర్చులతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పరీక్ష రద్దు కావడం మరింత భారమైందని అంటున్నారు. ఈ వ్యవహారంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 22 లక్షల మంది విద్యార్థుల కష్టాన్ని, వారి కలలను అవినీతి వ్యవస్థ ధ్వంసం చేసిందని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. పిల్లల చదువుల కోసం కొందరు తల్లిదండ్రులు అప్పులు చేశారని, మరికొందరు బంగారం అమ్మేశారని పేర్కొన్నారు. విద్యార్థులు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి కష్టపడి చదివితే చివరకు వారికి దక్కింది 'పేపర్ లీకేజీ–పరీక్ష రద్దు' మాత్రమేనని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో పెరిగిపోయిన అవినీతి కారణంగానే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని రాహుల్ ఆరోపించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తుపై జరిగిన నేరమని వ్యాఖ్యానించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, కానీ శిక్ష మాత్రం విద్యార్థులకే పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడి, ఆర్థిక భారం, అనిశ్చితిని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ప్రధాని మోదీ చెబుతున్న 'అమృత్ కాలం' యువతకు విషమయంగా మారిందని విమర్శించారు.



# కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**

**కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో**

**కవితపై కేసు**

**నమోదు చేసిన రైల్వే పోలీసులు**

**విచారణకు రావాలంటూ**

**సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్**

**మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కవితకు సమన్లు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది.

# నేపాలి కల్పన మామూలు లేడీ కాదు..

తెలుస్తోంది.కల్పన నేపాల్ దేశానికి చెందిన యువతి. ఈమెకు డబ్బు పిచ్చి చాలా ఎక్కువ. పైగా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంట్లో డబ్బు బాగా ఉంటుందని ఒక అంచనాకొచ్చింది. పైగా ఈమె వెనుక ఒక ముఠా కూడా ఉంది. కొద్దిరోజుల క్రితం విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ ఇంట్లో పని మనుషులు కావాలని తెలిసింది. దీంతో ఆ ముఠా మనుషులు రంగంలోకి దిగారు. విశ్రాంత ఐపీఎస్ అధికారితో మాట్లాడారు. కల్పన మీ ఇంట్లో పని చేసేందుకు వస్తుందని చెప్పారు. దానికి ఆయన ఒప్పుకున్నారు. అప్పటినుంచి కల్పన వినయ్ ఇంట్లో పని చేస్తోంది. వినయ్ ఈమెను ఇంట్లో మనిషి లాగా నమ్మారు. పైగా ఆయన భార్యకు ఆరోగ్యం అంతంత మాత్రమే. పిల్లలు వేరే ప్రాంతాలలో స్థిరపడ్డారు.. ఇటీవల వినయ్ ఆరోగ్యం సరిగా లేకపోతే బెంగళూరు వెళ్లారు. దానికంటే ముందు కల్పన ఇంట్లో మనిషిలాగా మెదిలిపోయింది. వినయ్ డబ్బులు పెట్టేది.. బంగారం దాచేది చూసింది. వినయ్ బెంగళూరు వెళ్ళిపోగానే ఆ ముఠా సభ్యులు ప్రణాళికను కల్పన చెప్పారు. కల్పన వారు చెప్పినట్టుగానే రంగంలోకి దిగింది. కొంతమంది వ్యక్తులతో కలిసి వినయ్ భార్యను అంతం చేసింది. ఇంతటి దారుణానికి పాల్పడేందుకు ప్రధాన కారణం డబ్బు, బంగారమే.. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు చాలా వరకు ఆధారాలు సేకరించారు. త్వరలోనే కల్పన, ఆమె వెనుక ఉన్న ముఠా సభ్యులను పట్టుకుంటామని చెబుతున్నారు.కల్పనతో అత్యంత చనువుగా ఉన్న మహిళలను పోలీసులు విచారించారు.. వినయ్ కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స కోసం బెంగళూరు వెళ్లారు. ఆయన వెళ్లిన తర్వాత కల్పన ఈ దారుణానికి పాల్పడింది. దానికంటే ముందు ఫోన్లో ఎక్కువసేపు మాట్లాడింది. సిసి కెమెరాలు మొత్తం రికార్డు అయ్యాయి. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులకు ఒక ఫోన్ లభించింది. అందులో ఉన్న నంబర్ల ఆధారంగా పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ దారుణానికి పాల్పడింది ముగ్గురా లేదా నలుగురా అనేది తెలిసి ఉంది. కల్పన మామూలు లేడీ కాదని.. ముందుగానే ఒక పథకం ప్రకారం ఇంట్లో పనిమనిషిగా చేరిందని.. ఆ తర్వాత మొత్తం దోచుకుని పోయిందని పోలీసులు చెబుతున్నారు. అయితే ఆమెకు ఈ ఆదేశాలు మొత్తం బయట నుంచి వచ్చాయని.. ఆమె వెనుక ఉన్న ఆ వ్యక్తులు ఎవరో త్వరలోనే బయట పెడతామని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు.

## డిజిటల్ సభ్యత్వ నమోదుపై బీఆర్ఎస్ కీలక నిర్ణయాలు

సజావుగా జరిగేందుకు ఈ కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. రాష్ట్రంలో ఉన్న 35,655 పోలింగ్ బూత్‌లకు ప్రతి బూత్‌కు ఇద్దరు కార్యకర్తల చొప్పున మొత్తం 71,310 మంది కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ శిక్షణా తరగతుల్లో డిజిటల్ సభ్యత్వ నమోదు విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించనున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించి, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సమావేశం తీర్మానించింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం వివిధ జిల్లాలకు ఇంచార్జీలను కూడా నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మోడీ గ్రేటర్ వ్యూహం

ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత ఎన్నికల్లో సైతం ఇక్కడ మంచి ఫలితాలు సాధించింది.. అందుకే ఈసారి మేయర్ పీఠం సాధించడం ద్వారా తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అన్నట్టు సంకేతాలు పంపాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్వయంగా రంగంలోకి దిగారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లి.. టిడిపి తో పాటు జనసేన మద్దతును పరోక్షంగా పొందినట్టు అర్థం అవుతోంది.గ్రేటర్ పరిధిలో టిడిపికి క్యాడర్ ఉంది. ఒక బలమైన సామాజిక వర్గం దన్ను ఉంది. ఆ రెండింటిని తిప్పుకుంటే బీజేపీకి ఇక్కడ ప్లస్ పాయింట్ అవుతుంది. పైగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ కూడా గ్రేటర్ పరిధిలో ఎక్కువ. ఏపీలో ప్రధాన భాగస్వామ్య పక్షాలుగా ఉండడంతో సెటిలర్స్ తప్పకుండా బిజెపి వైపు మొగ్గు చూపుతారని అంచనాలు ఉన్నాయి. అయితే ఆ ఇద్దరు నేతలను కలవడం ద్వారా సరికొత్త సంకేతాలను పంపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీకి దూరంగా ఉండిపోయింది. అది అంతిమంగా కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చిందని విశ్లేషణలు ఉన్నాయి. ఒకవేళ గ్రేటర్ ఎన్నికల పరిధిలో టిడిపి ఓటు బ్యాంకును బిజెపి వైపు మళ్లించగలిగితే.. భారతీయ జనతా పార్టీ గెలుపు నల్లేరు మీద నడక కానుంది. ఆ ఉద్దేశంతోనే చంద్రబాబు ఇంటికి వెళ్లిన మోడీ గంటా పది నిమిషాల పాటు ఆయన కుటుంబ సభ్యులతో గడిపారు.పవన్ కళ్యాణ్ బిజెపికి సానుకూలంగా ఉంటారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లోనే బీజేపీతో కలిసి పోటీ చేశారు కొన్నిచోట్ల. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. తెలంగాణ కంటే గ్రేటర్ పరిధిలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఎక్కువ. అందుకే వారిని మచ్చిక చేసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ పరామర్శ పేరుతో పవన్ ఇంటికి వెళ్లారు అనేది పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తున్న మాట. మొత్తానికి అయితే ప్రధాని టూర్ వెనుక గట్టి వ్యూహమే ఉన్నట్టు స్పష్టమైంది.

## పెరిగిన చికెన్, మటన్ ధరలు

కాకినాడ, మే 12, (వాయిస్ టుడే) : మటన్ తో పోలిస్తే నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ ను తింటారు. డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఎందుకంటే.. ధరలు అందుబాటులో ఉంటాయన్న కారణంతో సామాన్యులు ఎక్కువగా చికెన్ ను కొనుగోలు చేసి తింటారు. అయితే.. ప్రస్తుత కాలంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఎండలు.. పెళ్లిళ్ల సీజన్.. సరఫరా తగ్గుదల.. వెరసి చికెన్ ధరలు భారీగా పెరిగాయి. రోజురోజుకూ చికెన్, మటన్ ధరలు పెరుగుతుండటంతో సామాన్యులు కొనాలా వద్దా అన్న పరిస్థితి నెలకొంది. వారం రోజుల నుంచి పరిశీలిస్తే చికెన్ (కోడి మాంసం) ధరలు అమాంతం 80 రూపాయల వరకు పెరిగింది. గతవారం కేజీ చికెన్ రూ.260 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ.360 పలుకుతోంది. తాజా చికెన్ రేట్ల ప్రకారం.. ఫామ్ రేట్ లైవ్ బర్డ్ (కోడి కిలో) 170 నుంచి 180 ఉంది. డ్రెస్సెడ్ చికెన్ రూ.320 –330 వరకు అమ్ముతున్నారు. స్కిన్ లెస్ రూ.350 నుంచి రూ.360 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ.72 నుంచి 75 వరకు విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు భారీగా పెరగడంతో మాంసం ప్రియులు కోడి మాంసం కొనాలంటే జంకుతున్నారు. ప్రస్తుతం ధరలు మరింత పెరగడంతోపాటు జూన్ నెలాఖరు వరకు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు.వేసవి తీవ్రత కారణంగా కోళ్ల మరణాలు పెరగడం, ఫారాల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల మార్కెట్‌లో సరఫరా తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు పెళ్లిళ్లు, ఫంక్షన్లు, హోటళ్ల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని చెబుతున్నారు.

**మటన్ రేట్లు..**

ఇదిలా ఉంటే.. మటన్ రేట్లు సైతం భారీగా పెరిగాయి.. మార్కెట్లలో కేజీ మటన్ 1100లకి పెరగగా.. బోన్ లెస్ మటన్ రూ.1300 ల వరకు చేరింది. అయితే.. మార్కెట్‌లలో మటన్, చికెన్ రేట్లు ప్రాంతానికోలా మారుతున్నప్పటికీ.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నారు.





# కాపు, బలిజ, మున్నూరు కాపుల ఐక్య వేదిక రంగం సిద్ధం

## రాయచూరులో దక్షిణ భారత కాపు సమాజాల భారీ సమావేశం

రాయచూరు, మే 12 (వాయిస్ టుడే): దక్షిణ భారత పంచ రాష్ట్రాల కాపు, బలిజ, మున్నూరు కాపు సమాజాల ఐక్యతను బలోపేతం చేసే దిశగా జూలై 27న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు నగరంలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు సమాజం సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎ. పాపారెడ్డి తెలిపారు. నగరంలోని వీరాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన పూర్వభావి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీకృష్ణదేవరాయ పట్టాభిషేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సమావేసం నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా అల్ ఇండియా భారతీయ కాపు ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన కాపు సమాజాలను ఒకే వేదికపైకి తీసుకురావడం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఐక్య వేదికలను ఏర్పాటు చేసి కాపు సమాజ ఐక్యతను బలపరచాలని, త్వరలో ఢిల్లీలో జాతీయ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సమాజ ప్రతినిధిత్వాన్ని పెంచే దిశగా కృషి కొనసాగుతుందని ఆయన చెప్పారు. మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి మాట్లాడుతూ, ఈ సమావేశనికి కనీసం 5000 మందికి పైగా హాజరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాయచూరు నగరం మరియు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 4000 మందిని సమీకరించనున్నట్లు చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రతినిధులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సమావేశనికి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. రాయచూరు జిల్లాకు చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, ముంగారు సాంస్కృతిక ఉత్సవం రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ భారత కాపు సమాజాల తొలి ఐక్య సమావేసాన్ని రాయచూరులో నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన నిర్ణయమని అన్నారు. ఈ సమావేశానికి ఎ. పాపారెడ్డిని గౌరవాధ్యక్షుడిగా నియమించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. సమాజ ఐక్యత, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై చర్చించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. యువతను నాయకత్వంలోకి తీసుకురావడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో మున్నూరు కాపు సమాజం అధ్యక్షుడు బెల్లం నరసరెడ్డి, ఏపీఆర్ బళ్లారి, కాలిదాస్ విజయనగర, రమేష్ బుజ్జు, అనిల్ నాయుడు, రంగస్వామి, యు. కృష్ణమూర్తి, శ్యామ్ శివరామ్ (బళ్లారి జిల్లా), తెలంగాణ నుంచి వాయిస్ టుడే ఎండీ కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు జయపాల్ రెడ్డి, వాసాల వెంకన్న, పటేల్ బంగి నరసరెడ్డి, జి. శేఖర్ రెడ్డి, ఎన్. కేశవ రెడ్డి, ఎన్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.













## విద్యార్థుల ప్రతిభ ను ప్రోత్సహిస్తూ ఘన సన్మానం, అభినందన సభ

### మేడ్చల్ జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించిన భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ విద్యార్థికి 50,000 నగదు ప్రోత్సాహాన్ని అందచేసిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ లోని ప్రభుత్వ పాటశాలలో ఈరోజు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా లోనే మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం, అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి, నగదు పురస్కారాన్ని అందచేసారు.



ముఖ్యంగా భౌరంపేట్‌కు చెందిన ఒక విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి లక్ష్మీ నారాయణకు రూ. 50,000 నగదు పురస్కారం అందజేశారు. అలాగే మండల స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ. 30,000 నగదు బహుమతిని ప్రదానం చేశారు. అదేవిధంగా 500 పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున, 490 పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున నగదు పురస్కారాలను అందజేసి వారి ప్రతిభను కొనియాడారు.

అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం భౌరంపేట్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మీరు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాటశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి , నాయకులు మన్నే శేఖర్ ముదిరాజ్ , మిద్దెల మల్లారెడ్డి , కటకం విరేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో భారీ అగ్నిప్రమాద స్థలాన్ని సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్ రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురంలో జరిగిన భారీ అగ్నిప్రమాద స్థలాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, నష్టపోయిన బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో ఈటల రాజేందర్ పాటు లిజిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి , కేకేపి బిజెపి కాంతారావు ,స్టేట్ కౌన్సిల్ సభ్యులు బక్క శంకర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్రం మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం శ్రీశైలం గౌడ్ తనయుడు కూన కృష్ణ గౌడ్ హనుమాన్ మాలవిరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక ఆలయ పండితులు ఆశీర్వచనాల అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఓటర్ల జాబితా రూపకల్పనలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే) 129 డివిజన్ పరిధిలోని టీఎస్ఎస్సి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ల ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ – (ఎస్ ఐ ఆర్ )కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు కీలక సూచనలు చేశారు. ఓట్ల మ్యాపింగ్: ఓట్ల మ్యాపింగ్‌కు సంబంధించి బూత్ ఇన్చార్జిలు, బీఎల్ఓ (బి ఎల్ ఓ )లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పక్కాగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్: బస్తీలలో గడపగడపకు బీఎల్ఓలు ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్న సమయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సహకరించాలని కోరారు. అభివృద్ధి ఉ సంక్షేమం: రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుంచేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ నాయకులు, వివిధ బస్తీల వెల్ఫేర్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## త్రాగు నీటి సమస్య పరిష్కారించండి

### డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

నాగారం, మే 12:-(వాయిస్ టుడే): కీసర డివిజన్ పరిధిలోని కీసర స్నేహ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం డిప్యూటీ కమిషనర్ వసంతకి వినతిపత్రం అందజేసారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, కీసర మాజీ వార్డు సభ్యులు మచ్చాని రమేష్ యాదవ్ లు సంయుక్తంగా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. వేసవిలో నీరు లేక నిత్యం స్నేహ కాలనీ వాసులు నరకయాతన పడుతున్నారని గుర్తు చేశారు. ట్యాంకర్ల ద్వారా కూడా నీరు కాలనీకి అందక 15రోజులు దాటిందన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని లేని యెడల అంబేద్కర్ చౌరస్తా వద్ద కాళి బిందెలతో నిరసన దిగాల్సివస్తుందని వారు హెచ్చరించారు.

వాయిస్
హైదరాబాద్
బుధవారం 13 మే 2026




## బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డి.పోచంపల్లి శ్రీనివాస కాలనీ గండిమైసమ్మలో 37వ ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ మే 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డి.పోచంపల్లి శ్రీనివాస కాలనీ గండిమైసమ్మ లో బి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 37 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రోటోకాల్ ఢ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. వైద్యంతో పాటు పేద మధ్యతరగతి పిల్లలకు విద్యకు ఎలాంటి ఇబ్బందులున్న బి కే ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. కాలనీ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని తెలియజేశారు మాకు సహకరిస్తున్న సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందానికి బిగ్ న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి, మహేందర్ రెడ్డి, బొంగునూరి నవీన్ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, కావలి గణేష్, ప్రేమ్ కుమార్,నరసింహారెడ్డి , సాధు యాదవ్, శివ రెడ్డి, మరియు శ్రీనివాస కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## సమర్ధవంతంగా శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణాన్ని చేపట్టిన ఆలయ కమిటీకి సత్కారం

నాగారం, మే 12:-(వాయిస్ టుడే): వెంకులోగుట్ట శ్రీ హేమాద్రి వెంకటేశ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ, ఆలయ పునర్నిర్మాణం అంగరంగ వైభవంగా జరిపించిన హేమాద్రి వెంకిలోని గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డిని మంగళవారం కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చైర్మన్ కందాడి హనుమత్ రెడ్డి, అలాగే కమిటీ సభ్యులు అహర్నిశలు కృషి ఫలితంగా విజయవంతంగా జరిగిందని తెలిపిన కీసర మండల సామాజిక సేవా కార్యకర్త, కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు ఆయిమ తు డుం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి



నాగారం, మే12:-(వాయిస్ టుడే): హనుమజ్జయంతి సందర్భంగా కుషాయిగూడ బస్ స్టాప్ లో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ఆలయం లో ప్రత్యేక పూజలను మంగళవారం మాజీ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవాన్ హనుమంతుడు బలానికి, భక్తికి, సేవా తత్పరతకు, నిస్వార్థతకు ప్రతీక అని. శ్రీరామచంద్రుని పట్ల ఆయన చూపిన అచంచల భక్తి, లంకను దాటి సీతమ్మ జాడ కనుగొన్న ధైర్యం, సంజీవిని తీసుకొచ్చి లక్ష్మణుని ప్రాణం కాపాడిన కర్తవ్య దీక్ష మనందరికీ ఆదర్శం అన్నారు. ఈ పవిత్ర దినాన మనం తీసుకోవాల్సిన స్ఫూర్తి ఒక్కటేనని కష్టాల ముందు వెరవకపోవడం, ధర్మం వైపు నిలబడటం, సమాజ సేవలో మన వంతు కర్తవ్యం నిర్వర్తించడం. హనుమంతుని ఆశీస్సులతో మన ఊరు, మన రాష్ట్రం, మన దేశం సుఖసంతోషాలతో, శాంతి సామరస్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం పోతగాని గోపాల్ గౌడ్




నాచారం (వాయిస్ టుడే):హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్లో రిలయన్స్ పక్కన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పాదచారులకు,వాహనదారులకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయం. ప్రస్తుత ఎండల దృష్ట్యా భక్తుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సామాన్యులకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ఇలాంటి సామాజిక సేవలను జోడించడం గొప్ప విషయం.గోపాల్ గౌడ్ మాట్లాడుతూఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుతూ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, గడ్డం రాజిరెడ్డి, వేణుగోపాల్, పోతగాని సాయికిరణ్ గౌడ్, క్రాంతి కుమార్, భరత్ గౌడ్, సన్నీ,సాత్విక్, కిరణ్,పోతగాని విజయలక్ష్మి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని మరియు ఇతర నాయకులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు







నాచారం (వాయిస్ టుడే):వీర హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం తార్నాకలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తార్నాక ఎక్స్ రోడ్లోని గణపతి దేవాలయంలో ఉదయం 10:30 గంటలకు ఆంజనేయ స్వామికి అత్యంత ఇష్టమైన ఆకు పూజను మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో చేశారు. జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో తార్నాక ప్రాంతం మారు మోగింది. ఈ ఉత్సవాలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి ఓబీసీ జాతి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, బిజెపి కార్యదర్శి కార్యదర్శి బండారు విజయలక్ష్మి, బద్దం మహిప్సల్ రెడ్డి, బీజేపీ నేత శివ రెడ్డి,హైదరాబాద్ జిల్లా పార్టీ నాయకులు వీరన్న, సంపత్, కేదారం కార్యకర్తలు, భక్తులు వేళ్ళ సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్కెస్ట్రా వారు ఆలపించిన జైశ్రీరామ్, ఆంజనేయ భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

## సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు డివిజన్ లో 2 కోట్ల 19 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఒక కోటి రూపాయల అంచన వ్యయంతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంగళవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం ఒక కోటి 19 లక్షల రూపాయలతో నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎస్సీ సంఘం స్మశాన వాటికల ప్రహరీ గోడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, బి ఆర్ ఎస్ ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, శ్యామ్, ఎట్టయ్య, వెంకటేష్, శంకర్, రామ్మోహన్, షకీల్, ఆయా కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పటాన్చెరు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

పటాన్ చెరు (వాయిస్ టుడే): హనుమాన్ జయంతి సందర్భంగా పటాన్చెరు మరియు జెపి కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి వారి కరుణాకటాక్షాలతో పటాన్చెరువు ప్రజలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. ప్రతి ఇంట ఆనందం, అభివృద్ధి నెలకొనాలి, అని ఆకాంక్షించారు. ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## లగ్డారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని. లకడారం గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని..ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోటే కృష్ణ, శంకర్ గౌడ్, రాములు గౌడ్, నవీన్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, చైతన్య నగర్ హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేశారు. స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కంకర శ్రీనివాస్, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో లీలా ప్రసాద్ కు పీహెచ్.డీ.

పటాన్ చెరు (వాయిస్ టుడే): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి లీలా ప్రసాద్ కౌతారపు డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ద్రవ ఔషధ మోతాదు రూపాల నాణ్యతను అంచనా వేయడానికి డిజైన్ ద్వారా నాణ్యత దృష్ట్యా హరిత విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.రత్నమాల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లీలా ప్రసాద్ డాక్టరల్ పరిశోధన, ఔషధ ద్రవ ఫార్ములేషన్ల కోసం సుస్థిరమైన, విశ్వసనీయమైన హరిత క్రోమోటోగ్రాఫిక్ విశ్లేషణాత్మక పద్ధతులను



అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం, ఔషధ విశ్లేషణలో పటిష్టత, విశ్వసనీయతను నిర్ధారించడానికి క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) సూత్రాలను ఏకీకృతం చేస్తూ, మెరుగైన కచ్చితత్వం, ఎంపిక సామర్థ్యం, సున్నితత్వం, పునరుత్పత్తి సామర్థ్యం ద్వారా విశ్లేషణాత్మక రసాయన శాస్త్రాన్ని ముందుకు తీసుకువెళ్లిందని పేర్కొన్నారు.

ఈ పరిశోధన, సెరోటోనిన్ రిసెప్టర్ యాంటాగోనిస్ట్ ఫార్ములేషన్లు, మాస్ట్ సెల్ స్టెబిలైజర్లు, హిస్టమైన్ రిసెప్టర్ యాంటా గోనిస్టులు, లింకోసమైడ్ యాంటీబయాటిక్ ఇంజెక్టబుల్స్ విశ్లేషణలో, యాంటీబయాటిక్ లిక్విడ్ ఫార్ములేషన్లలో క్యాన్సర్ కారక, జన్యు విషపూరిత మలినాలను అతి తక్కువ స్థాయిలో నిర్ధారించడంలో, అలాగే ఫిజియోలాజికల్ ద్రావణాల స్థిరత్వ అధ్యయనాలలో గణనీయమైన తోడ్పాటును అందించినట్టు వివరించారు. ఈ అధ్యయనం, సుస్థిరమైన, వినూత్నమైన ఔషధ విశ్లేషణాత్మక పద్ధతుల దిశగా ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తోందన్నారు. డాక్టర్ లీలా ప్రసాద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో 23వ హనుమాన్ జయంతోత్సవం ఘనంగా నిర్వహణ

## వెయ్యిమందికి అన్నప్రసాద వితరణ



పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్ చెరువు పట్టణం,భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో 23వ హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రకాళి సేవ సమితి అధ్యక్షుడు వడ్ల కిట్టు నాయకత్వంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సుమారు 800 మంది భక్తులు విచ్చేసి అభయ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్మిక నాయకులు నర్ర బిక్షపతి, గూడెం మధుసూదన్ రెడ్డి, కోల్కూరి రామచంద్రారెడ్డి, మిద్దెల సుధాకర్ గౌడ్, ఎండిఆర్ యువసేన చైర్మన్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భద్రకాళి సేవా సమితి అధ్యక్షుడు వడ్ల కిట్టు మాట్లాడుతూ.. పటాన్ చెరులోని చెన్నకేశవ స్వామి ఆలయం సుమారు వెయ్యేళ్ల పురాతన చరిత్ర కలిగిన ఆలయమని తెలిపారు. 2004 సంవత్సరంలో హనుమాన్ జయంతి సందర్భంగా పులిహోర ప్రసాద వితరణతో ప్రారంభమైన సేవా కార్యక్రమం స్వామి వారి ఆశీర్వాదంతో ప్రస్తుతం 1000 మందికి అన్న ప్రసాదం అందించే స్థాయికి చేరుకుందని తెలిపారు, చెన్నకేశవ స్వామి, అభయ ఆంజనేయ స్వామివారి ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉండాలని, భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో నిర్వహించే అవకాశం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు విజయవంతంగా చేయడానికి నాకు సహకరించిన మిత్రులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, అభయ ఆంజనేయ స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి సేవ సమితి అధ్యక్షుడు వడ్ల కిట్టుతో పాటు కమిటీ సభ్యులు లక్కదొడ్డి రాములు, బాలరాజు, పవన్ చారి, ఆనంద్ రెడ్డి, హరిశంకర్ చారి, పెద్దబోయిన మాణిక్యం, హర్ష, బబులు, శ్రీరామ్, మాణిక్యం చారి, బంధుమిత్రులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రపంచ తెలుగు సాహితీ మహాసభలను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే) : ప్రపంచ తెలుగు సాహితీ మహాసభలను విజయవంతం చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరుగనున్న ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలుగు భాషా పరిరక్షణకు బాధ్యతయుతంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు భాషోద్దరణకు సాహితీ సభలు ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ తెలుగు సాహితీ మహాసభల జాతీయ సమన్వయకర్తలు , స్థానిక కవులు తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణరావు శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అరవా, శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షులు జె.వి.కుమార్ చేపూరి, ప్రముఖ కవి, రచయిత, దర్శకులు గూండ్ల నారాయణ తదితరులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారిని గౌరవ ప్రధంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ జడ్ పి టీసీ లు కుంచాల ప్రభాకర్ , సుధాకర్ రెడ్డి , వినోద్ పాల్గొన్నారు



## అన్నదానం.. మహాపుణ్యకార్యం

హైదరాబాద్, మే 12: అన్నదానం.. మహా పుణ్యకార్యమని హిందూ స్మశానవాటిక ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాచిగూడ హరాస్ పెంట లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సాయి గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ.. అన్నదానంకు మించిన దానం లేదని, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేస్తే వారు అందించే దీవెనలే మనకు శ్రీరామరక్ష అని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నదాంట్లో ఎంతోకొంత అన్నదానం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హిందూ స్మశానవాటిక ట్రస్ట్ కోశాధికారి సాయి గిరిధర్, సి. నందకిషోర్ యాదవ్, బి. కృష్ణగౌడ్, సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులుపాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరం అంటేనే పెహల్వాన్ల అడ్డ



గతంలో హైదరాబాద్ కా పైచాన్... హైదరాబాద్ కా పెహల్వాన్ అనే నానుడి.. ఉండేదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వారికి సరైన అవకాశాలు లభించక కుస్తీ వారి ప్రతిభను కనబరచలేక పోతున్నారని తెలిపారు. కానీ నేడు కుస్తీ పోటీలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు మాజీ ఎంపీ , టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. ఇటీవల ఎల్బీ స్టేడియంలో అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ కేసరి 2026 పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ నగరం అంటేనే పెహల్వాన్ల అడ్డ అని... అంజన్ కుమార్ యాదవ్ కూడా ఒక పెహల్వాన్ అని అన్నారు. పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి మంత్రి అభినందనలు తెలిపారు. వారు మరింత శిక్షణ తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రెజ్లర్లుగా రాణించాలని వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు.



## పటాన్ చెరు పట్టణ పరిధిలోని శ్రీరామ్ వాహనాల ఫైనాన్స్ గోదాంలో అగ్నిప్రమాదం

పటాన్ చెరు (వాయిస్ టుడే):పెద్ద ఎత్తున వ్యాపించిన మంటలు, దట్టమైన పొగలు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది. మంటలను పూర్తిగా అదుపు చేసినట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఫైరు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఇందులో ఆరు టిప్పర్ లారీల వరకు దహనమయ్యాయని, ఇందులో పోలీసులు సీజ్ చేసిన కార్లు, బైకులు,ఆటోలు దగ్ధమయ్యాయని తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్థిక నష్టం, ఫైరుకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఎండాకాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని, పికాషన్స్ తీసుకుని జాగ్రత్త పాటించాలని సూచించారు.



## అడ్మిషన్లను పునరుద్ధరించాలి

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):తమ అడ్మిషన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 2022వ సంవత్సరానికి చెందిన పరిశోధక విద్యార్థులు ఓయూ పరిపాలన భవనం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అడ్మిషన్ రద్దు చేయడంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. డిజైన్ సెమినార్ చేయలేదని నెపంతో తమ అడ్మిషన్ రద్దు చేయడం భావ్యం కాదనీ మండిపడ్డారు. అడ్మిషన్ రద్దు చేస్తున్నట్టు కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల ఎంతో మంది పరిశోధక విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అధికారుల సమాచార లోపంతో పరిశోధక విద్యార్థులు సెమినార్ డిజైన్ చేయలేకపోయారని అన్నారు. విద్యార్థుల అడ్మిషన్ల రద్దును ఉపసంహరించుకొని వారికి అవకాశం కల్పించాలని ఓయూ అధికారులను డిమాండ్ చేశారు.



## ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేసే కుట్ర మానుకోవాలి

కాచిగూడ, మే 12: విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేసే కుట్రను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఫీజుల బకాయిలు విద్యార్థుల ఖాతాల్లో ఎప్పుడు వేస్తారో స్పష్టత లేని జీఓ నెంబర్ 7ను వెంటనే ఉపసంహరించుకుని పాత పద్ధతినే కొనసాగించాలని అన్నారు. ఇప్పటికే రూ.10 వేల కోట్లు విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, దీంతో కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి పెంచుతుండటంతో నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించే పరిస్థితిలేక వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులపై పెను భారం పడుతోందని, దీంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అస్తవ్యస్తమైన విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ నేతలు పి కృష్ణ, ముత్యాల రావు, భూషణ్ భాస్కర్, డాక్టర్ ప్రశాంత్ నిమ్కర్, సత్య పాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## సేవాదళ్ కార్యకర్తలకు న్యాయం చేస్తాం వేం నరేందర్ రెడ్డి హామీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి, ఇటీవల నిర్వహించిన "సామర్థ్య శిక్షణా శిబిరం"కు సంబంధించిన సమగ్ర నివేదికను సమర్పించారు. సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లు, కమిటీలు మరియు ఇతర నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి సముచిత గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వేం నరేందర్ రెడ్డి, కార్యకర్తల నామినేటెడ్ పదవుల అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కాంగ్రెస్ సేవాదళ్‌కు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, జిల్లా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలవిహార్‌లో తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరీ



హైద్రాబాద్ (వాయిస్ టుడే): జలవిహార్ లో తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరీ సమావేశం నిర్వహించిన తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం సార్ నిర్వహించారు ప్లీనరీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దివ్యంగుల తీర్మానాలని ప్రవేశపెట్టిన విశ్వవిద్యాలయ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ పాల్గొని తెలంగాణ జన సమితి ఆత్మగౌరవ హక్కుల దివ్యాంగుల తీర్మానాలు. దివ్యాంగుల కోసం తెలంగాణ జన సమితి ఆత్మగౌరవంపై అననిత్యం పనిచేస్తుంది. 2016 చట్టం హక్కుల అమలుకై దివ్యాంగుల నిరంతరం పనిచేస్తుంది తెలంగాణ జన సమితి దివ్యాంగుల పక్షాన దిక్సూచిగా నిలుస్తుంది. విద్యార్థుల కోసం సంక్షేమ ఫలాలను ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు అదేవిధంగా బ్యాడ్ లక్ పోస్టులకు నడపడానికి నిరంతరం ప్రభుత్వంతో జరిపి సమస్యలకు పరిష్కారం చూపుతుంది తెలంగాణ జన సమితి పాల్గొని తీర్మానాలను ప్రవేశపెట్టారు.



## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

**మండలాల అభివృద్ధికి సహకరించాలి**

**కలెక్టర్‌ను కోరిన ఝాన్సీరెడ్డి**

తొర్రూరు, మే 12 వాయిస్ టుడే : వరి, మొక్కజొన్నల కొనుగోలు వేగవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను తొర్రూరు, పెద్ద వంగర మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి,శాలువాతో సత్కరించారు.తొర్రూరు, పెద్ద వంగర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లలో తలెత్తుతున్న సమస్యలను ఝాన్సీ రెడ్డి కలెక్టర్ కు వివరించారు.లారీలు వచ్చేలా, గన్ని సంచుల కొరత తీర్చేలా చూడాలని కోరారు. పంట కొనుగోలు అనంతరం రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.కొనుగోలు ప్రక్రియ, పారదర్శకంగా వేగవంతంగా జరగాలని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు వేగవంతం చేశామని, చివరి గింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, దానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని విజయవంతంగా ప్రజలకు చేరవేయడంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలు అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అడుగులు వేద్దామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చెవిటి సుధాకర్, రవీంద్ర చారి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజా కల్పన, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, హరికృష్ణ, గిరిధర్, ఎర్రం రాజు రైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ఆశాజ్యోతి, 'అశోక్ సార్' కన్నుమూత



పెద్దవంగర, మే 12 (వాయిస్ టుడే): పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ప్రముఖ విద్యావేత్త, మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన వెనుకదాసుల అశోక్ (అశోక్ సార్) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే మహబూబాబాద్ జిల్లాతో పాటు హైదరాబాద్‌లోని విద్యా వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. హైదరాబాద్‌లోని ప్రముఖ నారాయణ విద్యాసంస్థల డీన్‌గా బాధ్యతలు నిర్వహించిన అశోక్, తన పదవిని కేవలం వృత్తిగానే కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించారు.

ఆర్థిక స్థోమత లేక చదువుకు దూరమయ్యే స్థితిలో ఉన్న ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆయన అండగా నిలిచారు. యాజమాన్యంతో మాట్లాడి వారికి ఫీజు రాయితీలు ఇప్పించడంలో ప్రత్యేక చొరవ చూపేవారు. విద్యార్థులు కేవలం చదువుకోవడమే కాకుండా, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో వారికి నిరంతరం మార్గనిర్దేశం చేసేవారు.

**శోకసంద్రంలో విద్యార్థులు, మిత్రులు..**

అశోక్ సార్‌తో అనుబంధం ఉన్న విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఉన్నత స్థానానికి చేరుకున్నా.. తన మూలాలను మర్చిపోకుండా సామాన్యుల బిడ్డల కోసం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అశోక్ సార్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చదువు చెప్పించిన వందలాది మంది విద్యార్థుల రూపంలో అశోక్ సార్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.



## ఆరోగ్యశ్రీ కింద ఉచితవైద్యం అందించాలి

తొర్రూరు, మే 12 వాయిస్ టుడే : తాటి చెట్టు పైనుండి కిందపడి గాయాలపాలయ్యే గీతా కార్మికులకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.సన్నూరు గ్రామానికి గీతా కార్మికుడు తాండాల సుధాకర్ గౌడ్ తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలై తొర్రూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం గౌడ సంఘాల నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.గీతా కార్మికునికి కాలు మడిమ, ఛాతి ఎముకలు విరిగి ఇబ్బంది పడుతున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గీతా కార్మికులు ప్రాణాపాయ స్థితిలో తాటి చెట్ల నుండి కల్లు తీస్తున్నారని, అనేకమంది చెట్టు ఎక్కే క్రమంలో కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజానికి ఆరోగ్యకరమైన కల్లు, నీరాను అందించే గీతా కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. ఆసుపత్రుల పాలయ్యే గీతా కార్మికులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఆరోగ్య శ్రీ కింద అన్ని రకాల చికిత్సలు పూర్తిగా ఉచితంగా చేయాలని కోరారు.ఈ పరామర్శలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండి వీరేందర్ గౌడ్,నాయకులు సురేష్ గౌడ్, కమలాకర్ గౌడ్ పాల్గొన్నారు.

# బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా**

**వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, మే12 (వాయిస్ టుడే); బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై తక్షణ మే స్పందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. మంగళవారం రోజున వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిధి లో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి ,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశిం చారు.పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న రౌడీ షీటర్ల పై,అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ను కఠినతరం చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్టేషన్ పరిధి లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగం గా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజల తో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వాహన దారులకు హెల్మెట్,సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి జూదం లాంటి అసాంఘిక కార్య కలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,సిబ్బంది ఉన్నారు.



## మక్కజొన్నల కొనుగోల్లు వేగవంతం చేస్తున్నాం

**తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు**

తొర్రూరు, మే 12 వాయిస్ టుడే : మొక్కజొన్నల కొనుగోలును వేగవంతం చేస్తున్నామని తొర్రూర్ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో లోని మక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మక్క రైతులు ఎవరు అధైర్య పడొద్దని వారం రోజులు లోపు తొర్రూర్ సోమారం ,పెద్దవంగర కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న మొక్కజొన్నలన్నిటిని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఈవో , పిఎసిఎస్ డైరెక్టర్లు ,రైతులు పాల్గొన్నారు.



## తొర్రూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**భక్తులకు మహా అన్నదానం**

తొర్రూరు, మే 12 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని చారిత్రక స్థల ప్రాశస్త్యం కల పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమజ్జయంతిని పురస్కరించుకొని పాటిమీద తొర్రూర్ హనుమాన్ భక్తమండలి ఆలయ పూజారి రేణిగుంట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలొ స్వామివారికి ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ , ఉదయం ఎనిమిదిన్నరకు ఆంజనేయ స్వామి వారికి వివిధ రకముల పండ్ల రసములతో, పంచామృతములతో అభిషేకాలు జరిగాయి. భారీ ఎత్తున హనుమాన్ స్వాములు ఇరుముడి కట్టుకొని కొండగట్టు యాత్రకు బయలుదేరారు. తదుపరి మూలవిరాట్ స్వామివారికి చందనోత్సవము , అష్టోత్తర పుష్పార్చన ,పత్ర అర్చన స్వామివారికి వడమాలతో అలంకరించారు. గజలమాలలతో అలంకారం చేపట్టారు. ఫల, పుష్ప ,పత్ర విశేషఅలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు .మహా నివేదనం ,తాంబూలం , నీరాజన మంత్రపుష్పం స్వామివారికి చతుర్వేద పారాయణం హనుమాన్ చాలీసా, రామకీర్తనల పారాయణంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది మధ్యాహ్నం 12 గంటలకు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం, ప్రసాద వితరణ చిదిరాల నవీన్ కుమార్ గీత దంపతులు చేపట్టారు. ఈ కార్యక్రమం భారీ ఎత్తున దిగ్విజయంగా జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు కల్లూరి నాగేంద్రచారి, దార నాగ శివ ప్రసాద్, బోనగిరి శంకర్, కౌన్సిలర్ కర్నె నాగరాజు, కల్లూరి ప్రకాష్, దేవరకొండ కృష్ణ ప్రసాద్ ,ఆమంచి దయాకర్ ,కాంటేకర్ నరేందర్ , కల్లూరి రాధాకృష్ణ, దొడ్డ రఘు, జలగం రవి, అబ్బనపురి పూర్ణాచారి, వోమ సునీల్, రాజ్ కుమార్ ,సోమయాచారి, పెయింటర్ రవి ,స్వామి మచ్చ సోమయ్య, భూసాని రాము,అశోక్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ వారిచే మజ్జిగ ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మే 12,(వాయిస్ టుడే); పెద్ద హనుమాన్ జయంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శ్రీ ఆంజనేయ స్వామి వారి ని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా, భక్తికి నిలువెత్తు రూపంగా, అచంచలమైన సేవా భావానికి ఆదర్శం గా నిలిచిన ఆంజనేయ స్వామి వారి కృప రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని ప్రార్థించారు. ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి, రైతాంగానికి సమృద్ధి కలగాలని స్వామి వారిని వేడుకున్నారు. హనుమంతుని భక్తి, బలం, నిస్వార్థ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సేవ లో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు.




## సిరిసిల్లలో మంజూరైన సామాజిక పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్‌లపై సమగ్ర విచారణ జరిపించాలి

సిరిసిల్ల, మే 12, (వాయిస్ టుడే); సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధి లోని మంజూరైనటు వంటి సామాజిక పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు, డబల్ బెడ్ రూమ్ లపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎఫ్ టు యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం పాత్రి కేయుల సమావేశం లో డిమాండ్ చేసినారు. అర్హులైన పేద ప్రజలు ఎన్నిసార్లు ఇందిరమ్మ ఇళ్ల కోసం సామాజిక పెన్షన్ల కోసం దరఖాస్తు చేసిన అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన మంజూరి కాక పోగా అనర్హులకు మాత్రం మంజూరి అవుతున్నవి. శాంతినగర్ లోని పీసుక కనుకవ్వ భర్త సిరిసిల్ల మానేరు డ్యామ్ లో పడి ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా కనీసం ఆమె కు వితంతు పెన్షన్ కూడా రాలేదు. ఇంకా అనేక మందికి పెన్షన్లు ఇండ్లు రాక అద్దె ఇళ్ల లో ఉంటూ నానా అవస్థలు పడుతున్నారని. సిరిసిల్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి డ్యూటీ లో చూపిస్తున్న అలసత్వం ఇలా సామాన్యులకు సంక్షేమ పథకాలు అందకుండా పోతు ఉన్నాయని మున్సిపల్ అధికారుల వద్ద అనవసర సిబ్బంది మరియు రాజకీయ పార్టీ నాయకుల ఇళ్ల లో పనుల కోసం మున్సిపల్ సిబ్బంది ని ఉపయోగిస్తు న్నారని ఆరోపించినారు ఇంకా అనేక మున్సిపల్ అభివృద్ధి పనుల లో అక్రమాలు జరిగినాయి. అని ఆరోపించినారు. ఇంకా ఈ కార్యక్రమం లో గుజ్జ దేవదాస్,సలేంద్రి ఎల్లయ్య రేరా సంధ్య, పీసుక కనకవ్వ,గర్దాస్ శ్రీనివాస్,బాలరాజులు పాల్గొన్నారు.

# 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు'

## సాగు ఖర్చులు తగ్గించుకోవాలని శాస్త్రవేత్తల పిలుపు

ఇల్లందకుంట మే 12 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్ (ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక)లో భాగంగా, ఇల్లందకుంట మండలం బుజునూరు గ్రామంలో మంగళ వారం రోజు "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రస్తుత వానాకాలం సాగు సన్నద్ధతపై విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడుల కోసం మోతాదుకు మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని హెచ్చరించారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారు.



**కార్యక్రమ ముఖ్యాంశాలు**

**పెట్టుబడి తగ్గింపు:** తక్కువ యూరియా వాడకం మరియు అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాలి.

**నీటి పొదుపు:** అందుబాటులో ఉన్న సాగు నీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాలి.

**పంట మార్పిడి:** స్థిరమైన ఆదాయం కోసం పంట మార్పిడి పద్ధతులను తప్పనిసరిగా పాటించాలి.

**సేంద్రీయ సాగు:** సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు సేంద్రీయ పద్ధతులపై మొగ్గు చూపాలి.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణాధికారి రాకేష్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన వివిధ సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. నేరుగా శాస్త్రవేత్తలే తమ గ్రామానికి వచ్చి సలహాలు అందించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం: జాన్ వెస్లీ



సూర్యాపేట మే12 (వాయిస్ టుడే ప్రతినిధి) ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సూర్యాపేట రాయిని గూడెం వికాస్ బి ఫార్మసీ కళాశాలలో ఈ రోజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఐకెపి కేంద్రాల్లో దాన్యం రాశులు కుప్పలు తెప్పలుగా ఉన్న వాటిని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లపై దాన్య రాశులు ఉండి రైతులు ఎండకు ఎండి వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కష్టపడి రైతు పండించిన పంటలను మిల్లర్లు దళారులు ప్రభుత్వం కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా అకాల వర్షాలు పడితే రైతులు ఆగమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఐకెపి కేంద్రాల్లో దాన్యం రాశులు కడవకుండా ఉండాలంటే టార్పలిన్ లు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సక్రమంగా లేవన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న మిల్లర్లు దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్లమీద ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతాంగం ఉంటే ప్రమాదాలు జరిగి రైతులు మరణిస్తున్నారని అన్నారు.రోడ్ల మీద ఉన్న ఐకెపి కేంద్రాల వద్ద కేంద్రల రైతుల కారణాలకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర సక్రమంగా అందకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులకు అన్ని అమ్మడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్రమంత్రి మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై వేధింపులకు పాల్పడిన ఫోక్సో కేసులో ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన కుమారుడి కేసును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు ఈ కేసు విషయంలో ప్రభుత్వం సీరియస్ గా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాధారణ వ్యక్తులు ఇలాంటి కేసుల్లో నిందితులుగా ఉంటే వెంటనే అరెస్టు చేస్తున్న పోలీసులు బండి సంజయ్ కుమారుడు పట్ల ఎందుకు అదే విధానాన్ని అనుసరించట్లేదని ప్రశ్నించారు.సిట్ పేరుతో కేసు పక్కదోవ పట్టకుండా ఉండేవిధంగా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాలికకు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడిన విషయంలో అతన్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న విద్యా విధానం దేశానికి ఆదర్శమని ముఖ్యమంత్రి మాటలకు పరిమితం కావద్దని అన్నారు. పేదలందరికీ న్యాయమైన విద్య అందించాలంటే ప్రభుత్వ స్కూళ్లలో బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు సక్రమంగా లేక టీచర్ల కొరత ఉండి అనేక స్కూలు మూతపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందట్లేదని పేరుతో ప్రైవేటు విద్యా సంస్థల వైపు తల్లిదండ్రులు చూస్తే ఫీజుల భారం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వ పాఠశాలకు తగిన నిధులు కేటాయించాలని పాఠశాలలను ఆధునికరించాలని తగిన విధంగా సిబ్బందిని కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటం కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించినప్పుడే అందరికీ నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పారేపల్లి శేఖర రావు నాగారపూ పాండు కోట గోపి చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పూర్తి చేయాలి

**సమస్యలున్న కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందం**

**ప్రతి సెంటర్లో టార్పాలిన్ ఉండాలి**

**అదనపు నిల్వ కేంద్రాలు గుర్తించాలి: జిల్లా కలెక్టర్**

కరీంనగర్,మే 12(వాయిస్ టుడే):అధికారులు సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా అన్ని కేంద్రాల్లో నూరు శాతం టార్పాలిన్ ఉండాలని ఆదేశించారు. అత్యధికంగా ధాన్యం సేకరించాల్సిన కేంద్రాల సమీపంలో తాత్కాలిక స్టోరేజీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.మొక్కజొన్న కొనుగోళ్లలోనూ వేగం పెంచాలని మార్క్ఫెడ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఏడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో ధాన్యం సేకరణకు వస్తే జిల్లాలో ధాన్యం నిల్వచేసేందుకు అదనపు నిల్వ కేంద్రాలను గుర్తించాలన్నారు.ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రతి కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల,రెవిన్యూ, పోలీస్,రవాణా శాఖల అధికారులతో పాటు ప్రత్యేక అధికారి ఈ బృందంలో ఉంటారని తెలిపారు.ఈ బృందం సభ్యులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రంలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఆర్డీవో రమేష్ బాబు,పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్ పాల్గొన్నారు.

## కో ఆప్షన్ ఎన్నిక వాయిదాపై ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆగ్రహం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే13: నిర్మల్ జిల్లా బైంసా మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నిక వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించడమేనని లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి తో పాటు బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు సోమవారం అర్ధరాత్రి నుండి ఆందోళన చేపట్టి నిరాహార దీక్షకు పూనుకున్న సందర్భంగా వారికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి కో ఆప్షన్ ఎన్నిక జరుపుతామని సోమవారం కలెక్టర్ చెప్పగా ఆయన అనుమతితోనే 12వ తేదీన ఎన్నిక జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసినప్పటికీ, రాత్రివేళ కో ఆప్షన్ ఎన్నిక రద్దు అయినట్లు వాట్సాప్ మెసేజ్ పంపడం సరి కాదన్నారు . ఎన్నిక ఎందుకు వాయిదా వేశారో తెలియజేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ పై ఉందన్నారు. ఎన్నిక వాయిదా వేశారంటే అధికారులు ఎంఐఎంకు, ప్రభుత్వానికి వత్తాసు పలకడమేనన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంపై హైకోర్టుకు వెళ్లనున్నట్లు చెప్పారు. అవసరమైతే ప్రజాస్వామానికి విరుద్ధంగా వ్యవహరించిన తీరుపై అసెంబ్లీలో మాట్లాడతానన్నారు. ఎన్నిక నిర్వహించే వరకు కౌన్సిలర్లు చైర్మన్ అక్కడే బైఠాయిస్తారని వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు బైంసా మున్సిపాలిటీని పాలించిన ఎంఐఎం పార్టీకి ఇంకా అధికార దాహం వీడలేదన్నారు. ప్రజలు తమకు అధికారమిస్తే ఎంఐఎం పార్టీ ఓర్వలేకనే కుట్రలకు పాల్పడుతుందన్నారు. మున్సిపల్ పాలకవర్గం నియమకమై కేవలం రెండు నెలలు మాత్రమే అయిందని, ఎంఐఎం నాయకుల వ్యవహారం సరికాదన్నారు. పాలకవర్గం పిలుపుమేరకు బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. దీక్షలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. వీరు చేపడుతున్న దీక్షకు పెద్ద మొత్తంలో ప్రజలు సంఘీభావం ప్రకటించారు.

# హనుమాన్ జయంతి పర్వదినం భక్తిశ్రద్ధల సమాహారం

**సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత**

**కొత్తగూడెం ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : హనుమాన్ జయంతి పర్వదినం భక్తిశ్రద్ధల సమాహారమని, ఆధ్యాత్మికతతో పాటు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత పెరగాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం నందు నూతానంగా ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో హనుమంతుడు ధైర్యానికి, నిస్వార్థ భక్తికి నిలువుటద్దమని కొనియాడారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసినప్పుడే ధర్మ రక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గామస్థులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సర్పంచ్ అంజలి, ఉపసర్పంచ్ బాలకృష్ణ, లక్ష్మా రెడ్డి, హనుమంత రావు, వెంకటేశ్వర రావు, సత్యనారాయణ, ఎర్రయ్య, రాజు, ఉపేందర్, హుస్సేన్, దామోదర్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, గౌరీ శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్యూమరేటర్లకు ఇచ్చిన ఏరియాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి**

జమ్మికుంట మే 12 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జనాభా నమోదు లో భాగంగా ఎన్యూమరేటర్లకు కేటాయించిన ఏరియాలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన 2026-27 జనాభా నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల ఎన్యూమరేట్లు మీ ఇంటికి వచ్చి జనాభా గణన నమోదు చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు కేటాయించిన ఏరియాలో ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపి, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తి చేస్తారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేస్తారని, ఈ సర్వే పూర్తి కావడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రనిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిబివో దీపిక, ఎన్యూమరేటర్లు పలువురు పాల్గొన్నారు.




## కల్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బోయినపల్లి ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండల కేంద్రంలో నీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయనిధి,రైతు బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మోయినోద్దీన్ మాట్లాడుతూ మండలం లో 57 మందికి 57 లక్షల ఆరు వేల ఆరు వందల పన్నెండు రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులు ,130 మందికి 35 లక్షల 54 వేల 2 వందలు సి ఎం సహాయ నిధి చెక్కులను ,5 మంది కి రైతు బీమా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు 287 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే వివిధ కారణాలతో చనిపోయిన ఐదుగురికి రైతు బీమా కింద ఐదు లక్షల రూపాయలు చొప్పున చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది దరఖాస్తు చేసుకున్న పలువురికి సీఎం సహాయని చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల ఏ ఎం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ భీమరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముదిగంటిసురేందర్ రెడ్డి, ఏఎంసి బైక్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఆర్ ఐ మనోజ్ కుమార్, ఏవో ప్రణీత, ఆయా గ్రామాల సర్పంచులు, జిపిఓలు లబ్ధిదారులు ఉన్నారు



## అగ్ని ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్ నిర్వహణ

హుజురాబాద్ మే 12 (వాయిస్ టుడే): మంగళ వారం రోజు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్య లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఆసుపత్రి లో ప్రతి ఒక్కరికి అగ్నిప్రమాదాల నివారణ గురించి అవగాహన కలిగి ఉండాలని, అగ్ని ప్రమాదాల నుండి పేషెంట్లకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని, ప్రతి ఆసుపత్రి నందు అగ్నిప్రమాద నివారణ చర్యల సౌకర్యాలు కలిగి ఉండాలని చెప్పారు. ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఆర్పే యంత్రాల గురించి ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పేరుకే చలివేంద్ర మంచినీరు కరువు

మహబూబ్నగర్ జిల్లా మే.12 (వాయిస్ టుడే) : జడ్చర్ల/ నవాబుపేట్ మండలం తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో వేసవి కాలం సందర్భంగా చలివేంద్రం నిర్మించారు కార్యాలయానికి వచ్చిన ప్రజలు దాహం తీరక మంచినీరు తహం వేసి కాలికొండల దగ్గర వెళ్లి తిరిగి వెళ్ళిపోతున్నారు కనీసం దాహం తీర్చుకోవడానికి మంచినీరు కూడా సదుపాయాలు చేయని ఎమ్మార్వో కార్యాలయంలో దాహం వేసిన జనాలు కిరాణా షాపుల్లో వాటర్ బాటిల్ తీసుకొని దాహం తీసుకున్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ఎమ్మార్వో ఏం చేస్తున్నారు మరి మంచినీరు కూడా సరఫరా చేయడానికి చేతకాదా ప్రజలు దాహం తీరక నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు . మంచినీటి ఇబ్బందులకు ఎమ్మార్వో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు కార్యాలయానికి వచ్చిన ప్రజలు చర్చించుకుంటున్నారు.



## నాగార్జునసాగర్‌లో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో 10 కె రన్ విజయవంతం

**యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నిర్వహణ**

**జెన్కో, సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బంది భారీగా పాల్గొన్నారు**

**ఫిట్‌నెస్, మానసిక ప్రశాంతతకు నడకే మార్గం**

**అసిస్టెంట్ కమాండెంట్ రాజు**

**జెన్కో, డ్యామ్ ఎస్పీఎఫ్ అధికారులు సంయుక్తంగా భాగస్వామ్యం**

**ఆర్ఐ ప్రతాప్ నాయుడు, శ్రీనివాసరావు తదితరులు హాజరు**

నాగార్జునసాగర్, మే 12: (వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం 10 కె రన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్పీఎఫ్ నాగార్జునసాగర్ విభాగం అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు తెలిపారు. ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డీఐజీ మాధవరావు ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. నాగార్జునసాగర్‌లోని పైలన్ కాలనీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుండి 420 గ్యాలరీ వరకు సాగిన ఈ 10 కెరన్‌లో జెన్కో మరియు నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ప్రశాంతత కోసం నడకను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. సిబ్బందిలో ఆరోగ్య స్పృహ పెంచేందుకే ఈ రన్ నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు, సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు, జెన్కో, సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు అంబరాన్నంటాయి

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు -**

**భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయ స్వామి ఆలయాలు**

**అన్నదానంతో ముగిసిన ఉత్సవాలు**

నాగార్జునసాగర్, మే 12: (వాయిస్ టుడే): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నాగార్జునసాగర్‌లోని ప్రముఖ ఆంజనేయ స్వామి ఆలయాల్లో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

**ఆలయాల వారీగా పూజా కార్యక్రమాలు :**



పైలాన్ కాలనీ : సురికి వీరాంజనేయ స్వామి దేవాలయంలో శంకర్ శర్మ, రామాలయంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో వెంకట శివ కుమార్ శర్మ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలోని అంజనేయ స్వామి సన్నిధిలో శ్రీపాద శర్మ పూజా కార్యక్రమాలు ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు

– హిల్ కాలనీ: శ్రీ రమా సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో రాధా కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు చేశారు

– కెనాల్స్ కాలనీ : హనుమాన్ దేవాలయంలో పవన్ శర్మ, నిర్వహించారు

ఉదయం నుంచి ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం, సింధూర అర్చనతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. మధ్యాహ్నం అన్ని దేవాలయాల్లో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## చంద్రశేఖర్‌కు ఎంపీ రవిచంద్ర నివాళి

ఖమ్మం, మే, 12( వాయిస్ టుడే): గాయత్రి గ్రానైట్ కంపెనీ మాజీ మేనేజర్ చంద్ర శేఖర్ సింగ్ (జూ) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం నివాళులు అర్పించారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన జూ మృత దేహాన్ని ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల బ్లూ సీ విల్లాలోని ఆయన నివాసం లో ఉంచారు. ఎంపీ రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మి, సోదరుడు వద్దిరాజు కిషన్ తదితరులు జూ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులు అర్జెసి కృష్ణ, శాఖమూరి రమేష్, పారా నాగేశ్వరరావు, పారుపల్లి ఉషాకిరణ్, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ సింగ్, ఎంపీ రవిచంద్ర తనయులు వద్దిరాజు శ్రీనివాస్, సాయి నిఖిల్, నాగరాజు, కంపెనీ సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

**– ఎల్లమ్మ కాలువ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-12 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని పెద్ద చెరువు ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడం కోసం మంగళవారం బొంతకుంటపల్లి గర్రెపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఎల్లమ్మ కాల్వ కూడిపోయి కబ్జకు గురికావడంతో అధికారులు స్థానిక నాయకులతో కలిసి కాలువను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి కబ్జాకి గురైన కాలువను సర్వే చేసి పూడిక తీసి ఐదు గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరందిస్తున్నామని రైతులకు అవసరమైన సాగునీటి విషయంలో ఎలాంటి రాజీ పడేది ఉండదని తెలిపారు. రైతులకు సాగునీటి సరఫరా చేసే కాలువలను ఎవరైనా అన్యాక్రాంతం చేస్తే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగునీటి కాలువలను ఎల్లవేళలా పరిరక్షిస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి సందేహాలు లేవని నిండు ఎండా కాలంలో కూడా నియోజకవర్గ రైతన్నలకు అవసరానికి మించి సాగునీరందించామని తెలిపారు. గతంలో అధికారంలో లేనప్పటి నుండి రైతుల కోసం కోట్లాడిన నైజం తనదని గతంలో తాను శాసనసభ్యులుగా లేనప్పుడు గత పాలకులు రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులకు గురిచేస్తే నిరసనగా ఎస్సారెస్పీ గేట్లను బద్దలు కొట్టి రైతులకు వెన్నుదన్నుగా ఉన్న నెపంలో తన మీద అప్పటి పాలకులు కేసులు పెట్టిస్తే సోమవారం కోర్టుకు కూడా హాజరు అవడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ తాను ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-12 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు ఒక కోటి ఇరవై లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన రహదారులు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నిర్మించిన బీటీ రోడ్డు వల్ల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో రాత్రివేళల్లో ప్రజలకు భద్రత సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం సుల్తానాబాద్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ సౌందర్యవృద్ధి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్, తిప్పరాజు రమేష్ జిల్లా గ్రంథాలయ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చెర్మన్, మినుపాల ప్రకాష్ రావు మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్, అంతటి పుష్పలత పట్టణ కౌన్సిలర్ లు , పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ దుకాణాల్లో ధూమపానం నిషేధించాలి

**టీ స్టాళ్లను లను ఆకస్మికంగా తనిఖీ**

**ఎస్ఐ చంద్రకుమార్**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-12 (వాయిస్ టుడే) : టీ షాపులలో సిగరెట్లు తాగడానికి ప్రత్యేకంగా గదులను కేటాయించవద్దని ఎస్సై చంద్రకుమార్ టి షాపుల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పలు టీ షాపులలో స్మోకింగ్ జోన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యువత చెడు మార్గాలకు దారి తీసే విధంగా సిగరెట్లు పీలుస్తున్నారని తద్వారా యువత ఆరోగ్యం చెడిపోతుందని మత్తుకు బానిసలై చెడు మార్గాలకు దారి తీసే విధంగా ఉన్నటువంటి స్మోకింగ్ రూమ్ లను ఎత్తివేయాలని ఆదేశించారు. ఇకనుండి తరచూ దాడులు నిర్వహిస్తామని,ఎట్టి పరిస్థితుల్లో సపరేట్ గదులు ఏర్పాటు చేసి సిగరెట్లు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిగరెట్లు పీల్చుతున్న యువతకు కౌన్సెలింగ్ నిర్వహించారు. యువత చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలే తప్ప ఇలాంటి సిగరెట్ , మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: శరత్ కుమార్



ఖమ్మం, మే 12( వాయిస్ టుడే): ఖమ్మం రూరల్ మండలంలోని ఎన్.ఎస్.పి లింక్ కెనాల్ ఆక్రమణల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఇలాంటి ఆక్రమణలు కొనసాగడం ఆశ్చర్యకరమని ఏదులాపూరం మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ విమర్శించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏదులాపూరం మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.ఎస్.పి లింక్ కెనాల్ పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని తెలిపారు. కాలువ భూమిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. కాలువ ఆక్రమణల కారణంగా వర్షాకాలంలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఎన్.ఎస్.పి ప్రధాన కాలువ నుంచి పల్లెగూడెం, రెడ్డిపల్లి, పోలేపల్లి, సాయి గణేష్ నగర్, షిరిడి సాయి నగర్, కరుణగిరి ప్రాంతాల మీదుగా మున్నేరు వాగులోకి ప్రవహించే లింక్ కెనాల్ బఫర్ జోన్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణాల కారణంగా కాలువ సహజ వెడల్పు తగ్గిపోవడంతో పాటు ప్రవాహ మార్గం కూడా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారని చెప్పారు. ఫలితంగా వర్షాకాలంలో వరదనీటి సహజ ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడి రోడ్లపై నీరు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.

ఖాళీ ప్రదేశాల్లో వరదనీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి పెరిగి అంటువ్యాధుల ప్రమాదం నెలకొంటోందని, దుర్గంధం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్లు మరియు ఇతర ప్రజా మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతింటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి కాలువ అసలు పరిమాణాలు, బఫర్ జోన్ వివరాలు నిర్ధారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. అక్రమ నిర్మాణాలపై సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్‌కు ఆర్‌టీఐ దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. కాలువ అసలు రికార్డులు, బఫర్ జోన్ వివరాలు, గత సర్వే నివేదికలు, అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలు మరియు భవిష్యత్ పరిరక్షణ చర్యలపై పూర్తి సమాచారం కోరినట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం మరియు ప్రభుత్వ ఆస్తుల రక్షణ దృష్ట్యా సంబంధిత శాఖలు వెంటనే స్పందించి అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**